
650గ్రాముల దానిమ్మ కాయ


విరగ్గాసిన దానిమ్మ చెట్టు

సిరుల దానిమ్మ

10 ఎకరాల్లో పంట సాగు

100 టన్నుల దిగుబడి



అరకోటి దాకా అన్నదాతకు ఆదాయం

దానిమ్మ సాగుతో రైతు సిరుల పంట పండించాడు. వరుస రెండు పంటల్లో రూ.లక్షల లాభాన్ని ఆర్జించాడు ధర్మవరం మండలంలోని చిన్నూరుబత్తలపల్లికి చెందిన రైతు చింతా చంద్రశేఖర్. దానిమ్మకు తెగుళ్ల బెడద అధికంగా ఉంటుంది. తెగుళ్ల నివారణకు పెట్టుబడి ఎక్కువగా పెట్టాల్సి ఉంటుంది. వాటిని అధిగమించి లాభాలు ఆర్జించాడు గతేడాది కన్నా ఈ ఏడాది ధరలు తక్కువగానే ఉన్నా.. దిగుబడి ఆశాజనకంగా ఉండడంతో లాభాల బాటపట్టాడు.

- ధర్మవరం రూరల్

రైతు చింతా చంద్రశేఖర్ తనకున్న 10 ఎకరాల్లో దానిమ్మ సాగుచేశాడు. తోటిరైతుల సలహాలతో జైన్ టిస్ కల్చర్ రకం మొక్కలను 3400 నాటాడు. మందులు, సేంద్రీయ ఎరువులు వేసి, పంటను కాపాడుకున్నాడు. రూ.30 లక్షలదాకా పెట్టుబడి పెట్టాడు. గతేడాది 45 టన్నుల దిగుబడి సాధించాడు. టన్ను 1.6 లక్షలతో కర్నాటకకు చెందిన వ్యాపారులకు పొలంలోనే విక్రయించి, రూ.46లక్షల ఆదాయాన్ని ఆర్జించాడు. ఈ ఏడాది 100 టన్నుల దిగుబడి సాధించాడు. టన్ను రూ.75వేలతో విక్రయించగా రూ.75లక్షల వచ్చింది. రూ.28లక్షలు పెట్టుబడిపోను రూ.47లక్షల ఆదాయం సమకూరింది. పంట దిగుబడి కోసం 80 ట్రాక్టర్లు వరకు పశువుల ఎరువు, వేపచెక్క, వర్మీకంపోస్టును వేయడంతో మొక్కలు ఏపుగా పెరిగి, తెగుళ్ల బెడదను తట్టుకోగలిగాయని రైతు తెలిపాడు. ఒక్కో దానిమ్మ కాయ అర్ధకేజీ నుంచి కేజీ వరకు ఉంది. కాయలకు రక్షణగా కవర్‌ను తొడిగి, రక్షించాడు. పంటకు పెట్టిన పెట్టుబడి పోను ఆదాయం రావడంతో ఆ రైతు ఇంట సిరులపంట పండింది.

100 టన్నుల దిగుబడి

రెండేళ్లుగా లాభాలబాట

దానిమ్మ పంటకు ఈ ఏడాది ధరలు అంతంతమాత్రమే ఉన్నాయని రైతులు చెబుతున్నారు. గతేడాది టన్ను ధర లక్ష నుంచి రూ.1.25 లక్షల వరకు పలికింది. ఈ ఏడాది మాత్రం రూ.70వేల నుంచి రూ.90వేలలోపే అమ్ముడవుతోంది. ధర తగ్గినా అధిక దిగుబడి సాధించడంతో చింతా చంద్రశేఖర్‌కు లాభాలు వచ్చాయి.


దానిమ్మ దిగుబడిని చూపుతున్న రైతు

కష్టానికి ఫలితం దక్కింది

కుటుంబసభ్యులం అంతా కలిసి కష్టపడ్డాం. ఆశించిన స్థాయిలో దిగుబడి వచ్చింది. ధర తగ్గినా.. ఆదాయం చేకూరింది. పెట్టుబడి పోను లాభం రావడంతో సంతోషంగా ఉంది.

- చింతా చంద్రశేఖర్, రైతు, చిన్నూరుబత్తలపల్లి, ధర్మవరం మండలం


అంకురార్పణ చేస్తున్న అర్చకులు

బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

ఆంధ్రజ్యోతి ఖాద్రీశుడి బ్రహ్మోత్సవం March 19 - April 2


అమ్మవార్లతో కలిసి దర్శనమిస్తున్న స్వామివారు

కదిరి, మార్చి 19: పట్టణంలో వెలసిన దేవదేవుడు ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. యాగశాలలో మంగళవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ గావించారు. నిత్యాగ్ని హోత్రాన్ని వెలిగించారు. ఉత్సవాలు ముగిసే వరకు ఈ హోత్రం వెలుగుతూనే ఉంటుంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణోత్సవం బుధవారం ఆలయ ప్రాంగణంలో కనుల పండువగా నిర్వహించనున్నారు. అంకురార్పణతో పట్టణం ఉత్సవ శోభను సంతరించుకుంది. ఖాద్రీశుడి ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.

రాజకీయ ప్రకటనలను తొలగించండి

సరిహద్దుల్లో నిఘా ఉంచండి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశం



వీసీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

పుట్టపర్తి, మార్చి 19: ప్రభుత్వ రంగసంస్థల్లోనూ రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లను అనుమతించవద్దంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్‌కుమార్ మీనా.. జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ అరుణ్‌బాబు, అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో రాజకీయాలకు సంబంధించిన పోస్టర్లను వెంటనే తొలగించాలంటూ ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా పెట్టాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం, డబ్బు, ఆయుధాలు రాష్ట్రంలోకి రాకుండా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగస్థలాల్లో రాజకీయ ప్రకటనలు, బోర్డులను తొలగించామంటూ కలెక్టర్ వివరించారు. రాష్ట్ర సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఉంచామని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేశామని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో జేసీ అభిషేక్ కుమార్, డీఆర్వో కొండయ్య, సబ్‌కలెక్టర్ అపూర్వ భరత్, నియోజకవర్గాల ఎన్నికల అధికారులు, భాగ్యరేఖ, వెంకటశివారెడ్డి, గౌరీశంకర్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో టోల్‌ఫ్రీ నంబరు ఏర్పాటు

పుట్టపర్తి, మార్చి 19: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్థానిక కలెక్టరేట్‌లో టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేసినట్టు డీఆర్వో కొండయ్య మంగళవారం తెలిపారు. సమాచారం కోసం ఓటర్లు 18004 258795, 18004258796, 18004258797 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయవచ్చన్నారు.

ఇదే అదును..!

ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం

ఇసుక, మట్టి తరలింపులో అక్రమార్కులు


పరిగి చెరువులో మట్టి తవ్వకాలు

హిందూపురం అర్బన్, మార్చి 19: సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. అధికార యంత్రాంగం ఆ ఏర్పాట్లలో నిమగ్నమైంది. సాధారణ విధులను పక్కన పెట్టేశారు. దీనిని ఇసుక, మట్టి అక్రమార్కులు అదునుగా మలచుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో యథేచ్ఛగా ఇసుక, మట్టి అక్రమ రవాణా చేస్తూ.. జేబులు నింపుకుంటున్నారు. పరిగి మండలం పైడేటి, గణపతిపల్లి పరిధిలో పెన్నా, జయమంగళి నదుల పరివాహక ప్రాంతాల నుంచి ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. పరిగి చెరువులో ఎక్స్‌కవేటర్ ద్వారా మట్టిని తవ్వి, ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు.


ట్రాక్టర్ ద్వారా ఇసుక తరలిస్తున్న దృశ్యం

మామూళ్లు ఇవ్వకపోతే కేసు పెట్టిస్తా..

కానిస్టేబుల్ బెదిరింపు

అర్ధరాత్రి ఇళ్లకెళ్లి సోదాలు



రొద్దం, మార్చి 19: మామూళ్ల కోసం ఓ కానిస్టేబుల్ బరితెగించాడు. అర్ధరాత్రి ఇళ్లలో సోదాలు చేయడమే కాక, పేకాట నిర్వహిస్తున్నారనీ నెల మామూళ్లు ఇవ్వకపోతే కేసు పెట్టిస్తానంటూ బెదిరించాడు. దీనిపై ఫిర్యాదు చేసినా.. పోలీసులు తీసుకోలేదని బాధిత కుటుంబీకురాలు వాపోయింది. మండలంలోని చెరుకూరు గ్రామానికి చెందిన ప్రభాకర్ భార్య చిట్టి వెల్లడించిన వివరాలివి. చెరుకూరు గ్రామ శివారు ప్రాంతం కర్ణాటక సరిహద్దులో పెద్దఎత్తున పేకాట సాగుతోంది. రొద్దం పోలీసు స్టేషన్‌లో పనిచేసే ఓ కానిస్టేబుల్ తమ గ్రామ పరిధి కాకున్నా చెరుకూరు గ్రామంలోని ప్రభాకర్, మంజు ఇళ్లకు ఈనెల 15వ తేదీన అర్ధరాత్రి సమయంలో వెళ్లి, సోదాలు నిర్వహించాడు. 'మీరు పేకాట నిర్వహిస్తూ ప్రతినెలా స్టేషన్‌కు మామూళ్లు ఇస్తున్నారనీ, తనకు ఇవ్వకపోతే అంతు చూస్తా'నని బెదిరింపులకు దిగాడు. తాగినపుడు ఎస్ఐని దూషించినట్లు కేసు నమోదు చేస్తానని ప్రభాకర్‌ను బెదిరించినట్లు తెలిసింది. ప్రభాకర్ నుంచి సెల్‌ఫోన్ లాక్కోగా.. అతడు తప్పించుకుని పారిపోయినట్లు తెలిసింది. అప్పట్నుంచి ప్రభాకర్ రాలేదంటూ అతడి భార్య చిట్టి ఆందోళన చెందుతోంది. సోమవారం ఆమె రొద్దం పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లగా.. వారు తీసుకోలేదని చిట్టి ఆవేదన వ్యక్తం చేసింది.

అర్ధరాత్రి ఇంటికెళ్లడం ఏంటి?

ఈనెల 15న అర్ధరాత్రి రొద్దం పోలీసు స్టేషన్‌లో పనిచేసే కానిస్టేబుల్ చెరుకూరు గ్రామంలోని ప్రభాకర్, మంజు ఇళ్లలోకి వెళ్లి సోదాలు చేయడం ఏంటన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉన్నతాధికారులు లేకుండానే, కోర్టు అనుమతి తీసుకోకుండానే ఓ కానిస్టేబుల్ నెల మామూళ్లు ఇవ్వలేదన్న అక్కసుతో ఇళ్లలోకి వెళ్లి సోదాలు చేశారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఇదే కానిస్టేబుల్ పెనుకొండ డీఎస్పీ పేరు చెప్పి ఇసుక అక్రమంగా తరలించాడన్న ఆరోపణలతో ఆరు నెలలపాటు గుడిబండకు బదిలీ చేశారు. రాజకీయ నాయకుల సిఫార్సుతో రెండునెలల క్రితం మళ్లీ రొద్దం స్టేషన్‌కు బదిలీపై వచ్చాడన్న వాదనలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. రొద్దం మండలంలో ఎక్కడెక్కడ మామూళ్లు ఇస్తున్నారో ఆరాతీస్తూ తనకు కూడా ఇవ్వాలని ఆ కానిస్టేబుల్ ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై పెనుకొండ సీఐ యుగంధర్‌ను అడగ్గా.. కానిస్టేబుల్ సోదాల విషయం తన దృష్టికి రాలేదన్నారు. విచారించి, చర్యలు తీసుకుంటామన్నారు.



రంజాన్ వేళలు

	ఇఫ్తార్	సెహరీ
పుట్టపర్తి	6.34 బుధవారం (సాయంత్రం)	5.02 గురువారం (ఉదయం)
కదిరి	6.31 బుధవారం (సాయంత్రం)	5.08 గురువారం (ఉదయం)
ధర్మవరం	6.36 బుధవారం (సాయంత్రం)	5.05 గురువారం (ఉదయం)
హిందూపురం	6.34 బుధవారం (సాయంత్రం)	5.09 గురువారం (ఉదయం)
పెనుకొండ	6.32 బుధవారం (సాయంత్రం)	5.07 గురువారం (ఉదయం)

నాగజ్యోతికి 30న తెలుగు పరీక్ష

కొత్తచెరువు, మార్చి 19: ధర్మవరం మండలంలోని మోటుమర్ల కేజీబీవీకి చెందిన పదో తరగతి విద్యార్థిని నాగజ్యోతికి ఈనెల 30వ తేదీన తెలుగు పరీక్ష నిర్వహించనున్నట్లు కడప ఆర్‌జేడీ రాఘవరెడ్డి పేర్కొన్నారు. విద్యార్థిని ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు కాదు.. పొరబాటున హిందీగా నమోదు చేశారు. ఆ మేరకే హాల్ టిక్కెట్ వచ్చింది. ఈనెల 18వ తేదీన ధర్మవరంలోని బాలికోన్నత పాఠశాల కేంద్రంలో విద్యార్థిని నాగజ్యోతి పరీక్షకు హాజరైంది. తెలుగుకు బదులు హిందీ ప్రశ్నపత్రం ఇచ్చారు. విద్యార్థిని పరీక్ష రాసింది. అంతా ముగిశాక తనకు తెలుగు పేపర్ బదులు.. హిందీ ప్రశ్నపత్రం ఇచ్చారంటూ ఇన్విజిలేటర్ దృష్టికి తీసుకొచ్చింది. ఇన్విజిలేటర్ హాల్‌టిక్కెట్‌ను పరిశీలించగా.. అందులో హిందీ అని ఉంది. విషయాన్ని జిల్లా విద్యాశాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కడప ఆర్‌జేడీ రాఘవరెడ్డి మంగళవారం స్థానిక డీఈఓ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం ధర్మవరంలోని పరీక్షాకేంద్రానికెళ్లి విద్యార్థిని నాగజ్యోతిని అడిగి, వివరాలు తెలుసుకున్నారు. ఈనెల 30న విద్యార్థిని తెలుగు పరీక్ష రాసేలా అనుమతిచ్చారు. అనంతరం గాంధీనగర్ పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులను అడిగి వివరాలు రాబట్టారు. ఆర్‌జేడీ వెంట ఏపీఓ ప్రకాశ్‌రెడ్డి, ఎంఈఓ జయచంద్ర, ఉపాధ్యాయులు ఉన్నారు.


విద్యార్థినితో మాట్లాడుతున్న ఆర్‌జేడీ రాఘవరెడ్డి

హిందీ పరీక్షకు 611 మంది గైర్హాజరు

కొత్తచెరువు, మార్చి 19: జిల్లావ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన పదో తరగతి హిందీ పరీక్షకు 611 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పరీక్షల నిర్వహణాధికారి లాజర్ తెలిపారు. మొత్తం 115 కేంద్రాల్లో 22,420 మందికిగాను 611 మంది గైర్హాజరవడంతో 21,809 మంది విద్యార్థులు పరీక్ష రాశారన్నారు. 97.8 శాతం హాజరు నమోదైందని ఆయన వెల్లడించారు.


పంచాయతీ కార్యాలయ ఆవరణలో కట్టిన బారికేడ్లు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పంచాయతీ కార్యాలయ ఆవరణలో బారికేడ్లు

కొత్తచెరువు, మార్చి19: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ అధికార పార్టీ నాయకులు స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో సమావేశం నిర్వహించడంపై 'మా ఇష్టం' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించడంతో అధికారుల్లో చలనం వచ్చింది. వైసీపీ నాయకులు ఈనెల 18వ తేదీన సాయంత్రం సమావేశమయ్యారు. దీనిని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు సీరియస్‌గా తీసుకున్నారు. ఆయన సూచన మేరకు జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) విజయకుమార్ రెడ్డి.. కొత్తచెరువు పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలోకి ఎవరూ రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ ఇన్‌చార్జి ఈఓ సురేంద్రనాథ్ రెడ్డిని ఆదేశించారు. ఆ మేరకు ఇన్‌చార్జి ఈఓ బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పంచాయతీ కార్యాలయ ఆవరణలో సభలు, సమావేశాలకు అనుమతి లేదంటూ నోటీసులను సైతం అతికించారు.

ఉద్యోగులకు సెలవుల్లేవ్..

- అందరూ అందుబాటులో ఉండాల్సిందే..
- ఎన్నికల సంఘం ఆదేశాలు



సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో ఉద్యోగులందరూ అందుబాటులో ఉండాల్సిందేనంటూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో ఏప్రిల్ 18న ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభంకానుంది. కొత్తగా ఏర్పడిన జిల్లాలో మొదటిసారి సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం జిల్లా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఇప్పటికే జిల్లాలోని ఉపాధ్యాయ, ఉద్యోగుల వివరాలను సేకరించారు. వీరందరికీ త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు.

- పుట్టపర్తి

ఎన్నికల ఎఫెక్ట్

10వేల మంది అవసరం

జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 1571 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఎన్నికల విధులకు 10 వేల మంది అవసరమని అధికార వర్గాలు భావిస్తున్నాయి. జిల్లాలో ఉన్న 7వేల మందికిపైగా ఉపాధ్యాయులతో పాటు బోధనేతర ఉద్యోగులు, ఇతర శాఖల వారిని సైతం ఎన్నికల విధుల కోసం వినియోగించనున్నారు.

అందుబాటులో ఉండాల్సిందే..

ఏప్రిల్ 23 తరువాత పాఠశాలలకు వేసవి సెలవులిస్తారు. దీంతో జిల్లాలోని పాఠశాలలన్నీ మూతపడనున్నాయి. ఉపాధ్యాయులు కూడా సెలవులు ఉంటాయి. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉపాధ్యాయులకు ఈసారి సెలవులు లేనట్లే. ఎన్నికల కమిషన్ పిలిచినపుడు విధులకు హాజరు కావాల్సి ఉంటుంది. దీంతో ఉద్యోగులందరూ అందుబాటులో ఉండాల్సిందేనంటూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

అత్యవసరమైతేనే సెలవు


ఎన్నికల విధుల కోసం అవసరమైన సిబ్బంది వివరాలను జిల్లా ఎన్నికల సంఘం సేకరించింది. ఇందులోని ఉద్యోగఉపాధ్యాయులు అత్యవసరమైతేనే సెలవు తీసుకోవాల్సి ఉంటుంది. అందుకు జిల్లా అధికారుల అనుమతి తప్పనిసరి.

ధర్మవరం ఎమ్మెల్యే పీఏపై కేసు

కోడ్ ఉల్లంఘనపై ఎన్నికల సంఘం కొరడా

ధర్మవరం, మార్చి 19: ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి నడిరోడ్డుపై సభ ఏర్పాటుచేసినందుకు ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పీఏ గుర్రం శ్రీనివాసరెడ్డిపై ధర్మవరం పట్టణ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఈనెల 17న ఎన్నికల నియమావళిని అతిక్రమించి స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పట్టణంలోని చెన్నకేశవపురంలోని వైజంక్షన్ వద్ద నడిరోడ్డుపై పార్టీ చేరికల సమావేశాన్ని నిర్వహించారు. దీనిపై 'నడిరోడ్డుపై వైసీపీ సభ' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. దీనిని ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకుంది. చర్యలు తీసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ విషయంపై డీఎస్పీ శ్రీనివాసులును వివరణ కోరగా.. వై జంక్షన్‌లో సమావేశం పెట్టుకోవడానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పీఏ గుర్రం శ్రీనివాసరెడ్డి అనుమతి కోరాడన్నారు. రోడ్డుకి అడ్డంగా సభను ఏర్పాటుచేసి, ప్రజలకు ఇబ్బందులు పెట్టినట్లు మున్సిపల్ కమిషనర్ రాంకుమార్ ఫిర్యాదు చేశారన్నారు. ఆ మేరకు ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద వన్‌టౌన్ పోలీసులు.. గుర్రం శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదు చేశారన్నారు.

వడదెబ్బతో యువకుడి మృతి


యుగంధర్ యాదవ్ (ఫైల్)

నల్లచెరువు, మార్చి 19: మండలంలోని అల్లుగుండు గ్రామానికి చెందిన యుగంధర్ యాదవ్ (29) సోమవారం వడదెబ్బతో మృతిచెందాడు. కుటుంబసభ్యులు, బంధువులు తెలిపిన వివరాలివి. యుగంధర్ కదిరిలో సూపర్ మార్టు నిర్వహిస్తుండేవాడు. సోమవారం కూడా మార్టుకు వెళ్లి వచ్చాడు. తీవ్రమైన ఎండకు వడదెబ్బ తగిలింది. రాత్రి ఉన్నఫలంగా అపస్మారక స్థితిలో ఇంటివద్ద పడిపోయాడు. వెంటనే అతడిని కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. యుగంధర్‌కు భార్య, మూడేళ్ల కుమారుడు ఉన్నారు. భార్య ప్రస్తుతం గర్భవతి. యుగంధర్ మృతితో కుటుంబికులు, బంధువులు బోరున విలపించారు.

శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయ ప్రాంగణం

కదిరి, మార్చి 19: ఖాద్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలకు పట్టణంలోని ఆలయ ప్రాంగణంలోగల యాగశాలలో మంగళవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. పక్షం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు ఎటువంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని అష్టదిక్పాలకులను వేడుకోవడం, ఉత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానించే క్రతువునే అంకురార్పణ అంటారు. తొలుత యాగశాలలో పుణ్యాహవచనం నిర్వహించి, శ్రీవారి ఆలయంలో స్వామివారి సర్వ సైన్యాధ్యక్షుడైన విశ్వక్సేనుడి ఉత్సవ విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆ విగ్రహాన్ని మండపంలో ఆలయ మర్యాదలతో కొలువుదీర్చారు. తర్వాత ఈశాన్య దిక్కుకు వెళ్లి ఉత్సవాలకు ప్రారంభ సూచికగా విశ్వక్సేనుడి సమక్షంలో ప్రధానాచార్యులు భూమాత అనుగ్రహం కోసం భూమికి విశేషమైన ఆరాధన చేశారు. భక్తిశ్రద్ధలతో మంత్రయుక్తంగా మట్టిని సేకరించి యాగశాలకు చేరుకున్నారు. ప్రధానాచార్యులు బ్రహ్మస్థానంలో ఉండి విశేష ఆరాధనలు చేశారు. తర్వాత యాగశాలలో నిత్యాగ్ని హోత్రాన్ని వెలిగించారు. ఉత్సవాలు ముగిసే వరకు ఈ అగ్నిహోత్రం వెలుగుతూనే ఉంటుంది. కల్యాణోత్సవం నుంచి బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు శ్రీవారు యాగశాలలోనే కొలువుదీరుతారు. పుట్టమన్ను సేకరించి యాగశాలలో నవధాన్యాలను మొలక పోస్తారు. ఇందులో మొలక ఏ దిక్కున ఎక్కువగా వస్తుందో ఆ దిక్కున పంటలు ఎక్కువగా పండుతాయని భక్తుల నమ్మకం. మొదటిరోజు కార్యక్రమం వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ సాగింది. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

నేడు నృసింహుడి కల్యాణోత్సవం..

బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న లక్ష్మీ నృసింహస్వామి వారి కల్యాణోత్సవం బుధవారం ఆలయ ప్రాంగణంలో కన్నుల పండువగా జరగనుంది. అంతకు ముందు ఉదయమే ధ్వజారోహణం నిర్వహిస్తారు. ఉత్సవాలకు అధిపతి అయిన గరుడాళ్వార్‌ను ధ్వజారోహణం గావించడమే ఈ వేడుక ప్రాముఖ్యత. నేడు ఆరోహణం గావించిన గరుడాళ్వార్‌ను ఉత్సవాలు ముగిసే వరకు అలాగే ఉంచి, తీర్థవాది రోజున అవరోహణం గావిస్తారు. ఈ వేడుకను తిలకించడానికి వేలాది మంది భక్తులు తరలి రానున్నారు. తొలుత యాగశాల నుంచి స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వేర్వేరుగా పల్లకీల్లో కల్యాణ మండపానికి తీసుకొస్తారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీవారి ప్రతిరూపమైన కంకణ భట్టాచార్యుల వారు అమ్మవార్లకు మాంగల్యధారణ గావిస్తారు. దీంతో ఉత్సవం ముగుస్తుంది. సాధారణ వివాహాలలో మాదిరిగానే నారసింహుడి కల్యాణంలో కూడా తలంబ్రాలు పోసుకోవడం, వివాహ వేడుకకు హాజరైన వారు వధూవరులకు చదివింపులు సమర్పించడం అనాధిగా వస్తోంది. సాక్షాత్తూ బ్రహ్మదేవుడే ఈ ఉత్సవాలను ముందుండి నడిపిస్తారని, అందుకే వీటిని బ్రహ్మోత్సవాలని పేరు. శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల సమేత నారసింహుడి కల్యాణం తిలకించడానికి ముక్కోటి దేవతలు విచ్చేస్తారని భక్తుల నమ్మకం. నేటి సాయంత్రం జరుగనున్న ఈ ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయ ప్రాంగణమంతా అత్యంత సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల గురించి అందరికీ తెలిసే విధంగా పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్లలో విద్యుద్దీపాలతో స్వాగత తోరణాలను ఏర్పాటు చేశారు.



ఉత్సవాలకు అంకురార్పణ చేస్తున్న అర్చకులు

పట్టా ఫట్.!




- ఇంటి పట్టా కావాలా.. రద్దు చేయమంటారా..?
- కామారుపల్లి జగనన్న లేఅవుట్ లబ్ధిదారులకు బెదిరింపులు
- బలవంతంగా రిజిస్ట్రేషన్.. ● నిర్మాణానికి అనువైన స్థలం కాదని వాపోతున్న బాధితులు

అనంతపురం సిటీ, మార్చి 19: పట్టా రిజిస్ట్రేషన్ చేయించుకుంటారా..స్థలాన్ని రద్దు చేయమంటారా.. అని బెదిరించి మరీ పట్టాలు జారీ చేస్తున్నారు. అధికార నేతలు స్థలం మార్చలేదు..కానీ మాట మార్చారు..కామారుపల్లిలో కేటాయించిన జగనన్న లేఅవుట్ స్థలాలు ఇళ్ల నిర్మాణానికి అనువు కాదని సాక్షాత్తు ప్రజాప్రతినిధులతో పాటు ఆశాఖ మంత్రి కూడా తీర్మానించారు. లబ్ధిదారులకు మరోచోట స్థలాలు కేటాయించి పత్రాలు మార్చి ఇస్తామన్నారు. ఇదంతా మూడేళ్లకిందటి మాట.. ఆ దిశగా ఏమాత్రం ప్రభుత్వం అడుగేయలేదు. చివరికి ఎన్నికల ప్రక్రియ కూడా రావడంతో అదే లేఅవుట్‌లోని లబ్ధిదారులపై ఒత్తిడి చేసి మరీ అక్కడే బలవంతపు రిజిస్ట్రేషన్లు చేయిస్తుండటం పలు విమర్శలకు తావిస్తోంది. కొందరు లబ్ధిదారులు నిరాకరిస్తుండటంతో సంబంధిత వీఆర్వోలు, సచివాలయ అడ్మిన్‌లపై ఒత్తిడి చేసి పనులు సాగిస్తుండటం గమనార్హం. చివరికి రిజిస్ట్రేషన్ చేసుకుంటే పట్టా ఉంటాదీ.. లేకుంటే రద్దు చేస్తాం.. అంటూ పలు రకాలుగా లబ్ధిదారులను బెదిరిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు ఇచ్చిన హామీలను మరవడమే కాకుండా..పెద్దఎత్తున పట్టాలిచ్చి రిజిస్ట్రేషన్లు చేయించి ఇచ్చామని చెప్పుకుంటున్నారు. ఓట్లు దండు కోవడం కోసం నేతలు చేస్తున్న మాయలు లబ్ధిదారులకు ఆగ్రహం తెప్పిస్తున్నాయి.

● మాట మార్చారు..

నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇల్లు పథకం కింద ప్రభుత్వం అనంతపురం రూరల్ మండల పరిధిలోని కామారుపల్లి జగనన్న లేఅవుట్‌లో స్థలాలు కేటాయించారు. 7,308మంది (అనంతపురం నగరం, అనంతపురం రూరల్, రాప్తాడు తదితర ప్రాంతాల్లో) పేదలకు ఇక్కడ స్థలాలు కేటాయించారు. అయితే స్థలాలు పొందిన సంతోషం కొన్నాళ్లయినా దక్కలేదు. అక్కడికి వెళ్లి చూసిన లబ్ధిదారులు ఆ స్థలం చూసి అవాక్కయ్యారు. కారణం అది ఇంటి నిర్మాణానికి ఏమాత్రం అనువుకాని భూమి, ఇసుక, చవుడు నిండి బురదమయంగా ఉంది. లబ్ధిదారులు తమకు ఇంటి పట్టాలు వద్దని వేరే చోట కేటాయించాలని మొర పెట్టుకున్నారు. పరిశీలించిన నాయకులు వారికి వేరేచోట స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అది అమలుకు నోచుకోలేదు.



రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే రద్దు చేస్తాం..

కామారుపల్లి లేఅవుట్ లబ్ధిదారులకు మరోకచోట ఇంటి పట్టాలు ఇచ్చే పరిస్థితి లేదు. పైగా ఎన్నికల ప్రక్రియ వచ్చేసింది. ఎన్నికల్లోపు రిజిస్ట్రేషన్లు ప్రక్రియ జరగకపోతే పార్టీకి ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. ఏం చేస్తారో.. మాకు తెలియదు.. ఏలాగైనా లబ్ధిదారులను ఒప్పించి లబ్ధిదారులపై రిజిస్ట్రేషన్లు చేయించే బాధ్యత ఆయా సచివాలయాల వీఆర్వోలు, అడ్మిన్‌లు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులతో పాటు ఉన్నతాధికారులు ఆదేశించినట్లు తెలిసింది. అయితే మరోచోట ఇస్తామన్నారు..మళ్లీ ఇప్పుడేంటి అంటూ లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే నేతల ఒత్తిడి తట్టుకోలేక అధికారులు రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే ఇంటి పట్టా రద్దు చేస్తాం.. కొత్త వాళ్లకు ఇస్తాం.. అని బెదిరించి మరీ రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు.ఎన్నికల వేళ బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించడం ఏంటని లబ్ధిదారులు మండిపడుతున్నారు. ఎందుకూ పనికి రాని స్థలాలు తీసుకుని మేమేం చేసుకోవాలి..అని వాపోతున్నారు. వారితో ఎదురు దాడికి దిగలేక.. తప్పనిసరి పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

మోసం చేశారు: ఓ మహిళ ఆవేదన

మాది అనంతపురం నగరం. నేను నా భర్త కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాం. మాకు ఇద్దరు పిల్లలు. ఎన్నికల సమయంలో ప్రతి పేదవాడికి ఇంటి పట్టా ఇస్తారని చెప్పడంతో నేను నా భర్త వైసీపీకి ఓటు వేశాం. అధికారంలోకి రాగానే.. ఎన్నికల్లో చెప్పినట్లుగానే మాకు.. ప్రభుత్వం ఇంటి పట్టా ఇచ్చింది. కానీ నిర్మాణానికి ఏమాత్రం పనికిరాని కామారుపల్లి లేఅవుట్‌లో ఇచ్చారు. దీంతో అధికారుల వద్దకు వెళ్లి మొర పెట్టుకోగా స్థలం మార్చి ఇస్తామన్నరు. చివరికి మాపై ఒత్తిడి చేసి మరీ అదే చోటే రిజిస్ట్రేషన్ చేసి పట్టా ఇచ్చారు. అందరమూ మోసపోయాం..

పట్టా వద్దన్నా: ఓ లబ్ధిదారు

మాది అనంతపురం. మాకు ఏమాత్రం అనువుకాని కామారుపల్లి లేఅవుట్‌లో పట్టా ఇచ్చి.. మమ్మల్ని మోసం చేశారు. నిలదీస్తే.. మరొకచోట ఇస్తామని నమ్మించారు. ఎన్నికల ప్రక్రియ రావడంతో మాకు మరోకచోట ఇవ్వకుండా అదే లేఅవుట్‌లోనే రిజిస్ట్రేషన్ చేస్తామని అధికారులు మా వద్దకు వచ్చారు. రిజిస్ట్రేషన్ చేసుకోకుంటే రద్దు చేస్తామని బెదిరించారు. మీరు బెదిరించేదీ ఎందుకు మాకు కామారుపల్లిలో ఇంటి పట్టా వద్దు.. రిజిస్ట్రేషన్ కూడా వద్దని వెనక్కి పంపాను. వచ్చే ప్రభుత్వంలోనైనా ఇంటి పట్టా తీసుకుని ఇల్లు కట్టుకుంటాం.

విద్యుత్ షాక్‌తో చిరుత మృతి



చిరుత కళేబరం

కూడేరు, మార్చి 19: మండలంలోని పి. నాగిరెడ్డిపల్లి సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చిన దిమ్మెను ఎక్కిన చిరుత విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. స్థానికులు, అటవీశాఖ అధికారులు తెలిపిన మేరకు.. సోమవారం రాత్రి ఓ చిరుత గ్రామ సమీపంలోని బాలరాజు తోట వద్దకు వెళ్లింది. అక్కడ ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె ఎక్కింది. దీంతో విద్యుత్ షాక్ గురై మృతి చెందింది. మంగళవారం ఉదయం వ్యవసాయ పనులకు వెళ్తున్న కొందరు రైతులు చిరుత మృతి చెందినట్లు గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే డీఎఫ్ఓ వినీత్ కుమార్, ఎఫ్ఆర్ఓ శ్రీనివాసులు, డిప్యూటీ రేంజ్ అధికారి హొసేనప్ప, తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని చిరుత మృతిపై ఆరా తీశారు. సంఘటన స్థలంలోనే పశువైద్యాధికారి శ్రీనివాసులు చిరుతకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం అక్కడే ఖననం చేశారు.



పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

జొన్న చిగురు తిని 80 గొర్రెలు మృతి

- రూ.9 లక్షల నష్టం

బెళుగుప్ప, మార్చి 19: మండలంలోని గంగవరం గ్రామసమీపంలో జొన్నచిగురు తిని సోమవారం రాత్రి 80 గొర్రెలు మృతి చెందాయి. కంబదూరు మండలం పి.వెంకటంపల్లి గ్రామానికి చెందిన లాల్యానాయక్‌కు తనకున్న 300 గొర్రెలను మేత కోసం కొన్ని రోజుల కిందట బళ్లారికి తీ సుకెళ్లాడు. స్వగ్రామానికి మందతో తిరిగి వస్తుండగా చీకటి పడటంతో గంగవరం వద్ద ఆగారు. ఆ సమయంలో పిల్లలకు పాలు తాపుతుండగా కొన్ని గొర్రెలు రోడ్డు పక్కనే ఉన్న కోతకోసిన జొన్న పొలంలోకి వెళ్లాయి. అక్కడ జొన్న చిగురు తిని అస్వస్థతకు గురై రాత్రి చనిపోయాయి. దాదాపు రూ.9 లక్షల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలంటూ యజమాని కోరారు. పశువైద్యాధికారి రమేష్ మంగళవారం సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. పంట కోత కోసిన తర్వాత వచ్చిన చిగురు విషపూరితంగా ఉంటుందని, దాన్ని తినడంతోనే గొర్రెలు చనిపోయాయన్నారు. నష్టపరిహారపు నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతున్నామన్నారు.



గొర్రెల కళేబరాలను పరిశీలిస్తున్న పశువైద్యాధికారి రమేష్

పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య



గోగుల విజయ్(ఫైల్)

తాడిమర్రి, మార్చి 19: మండలంలోని నారసింపల్లి గ్రామంలో మంగళవారం పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనపై ఎస్ఐ నాగస్వామి తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. నారసింపల్లికి చెందిన గోగుల గంగాధర్ కుమారుడు గోగుల విజయ్(15) బత్తలపల్లిలోని జిల్లాపరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ప్రస్తుతం పరీక్షలు జరుగుతుండడంతో.. సోమవారం జరిగిన పరీక్షకు హాజరయ్యాడు. అయితే మంగళ వా రం హిందీ పరీక్షకు వెళ్లాల్సి ఉండగా.. స్నానానికి వెళ్లి బాత్రూంలో ఉరివేసుకున్నాడు. ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో.. కుటుంబ సభ్యులు కిటికీలోంచి చూడగా.. ఉరికి వేళాడుతూ కనిపించాడు. వెంటనే వారు తలుపు బద్దలు కొట్టి అతడిని కిందకి దించారు. కొనఊపిరి ఉండడంతో హుటాహుటిన బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. తర్వాత మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వవైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ 7:30గంటల సమయంలో మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో రాణిస్తారనుకుంటే ఇలా మధ్యలోనే జీవితం ముగిసిపోయిందని రోదించారు. హిందీపరీక్ష సరిగ్గా రాయగలనో.. లేదోనని భయపడేవాడని కుటుంబ సభ్యులు చెప్పారని, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

వైసీపీ డీలా



- టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఏర్పాటుతో కంగారు
- కూటమిదే అధికారమని జాతీయ సర్వేలు వెల్లడి
- వైసీపీ అభ్యర్థుల్లో అయోమయం
- కూటమి అభ్యర్థుల్లో కదనోత్సాహం
- నేడో.. రేపో ఆ రెండు నియోజకవర్గాలకు అభ్యర్థుల ఖరారు

అనంతపురం, మార్చి 19(ఆంధ్రజ్యోతి): టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితో వైసీపీ డీలా పడుతోందా అంటే అవుననే సమాధానమే ఎటుచూసినా వినిపిస్తోంది. ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతోంది. అటు కూటమి, ఇటు వైసీపీ అభ్యర్థులను ఆయా పార్టీల అధినాయకత్వం అధికారికంగా ప్రకటించింది. దీంతో జిల్లాలో రాజకీయ వేడి పెరిగింది. ఏ హోటల్ వద్ద చూసినా, ఏ కేఫ్ వద్ద చూసినా రాజకీయ చర్చలే జరుగుతున్నాయి. ప్రజల్లో చర్చ జోరుగా సాగుతున్నా, అభ్యర్థుల్లో మాత్రం ఇంకా ఆ జోష్ కనిపించడం లేదు. ఎన్నికల నోటిఫికేషన్‌కు మరో నెల దాకా గడువు ఉండటం దీనికి ఒక కారణమైతే, అసంతృప్తుల బుజ్జగింపులు, ఇతర వ్యవహారాలపై దృష్టి సారించడం ఇంకో కారణం.

సర్వేలన్నీ కూటమివైపే..



టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు ఖరారు కావడంతో సర్వేలన్నీ కూటమే అధికారం చేపట్టబోతోందని తేల్చాయి. జాతీయ సర్వేలతో పాటు స్థానిక సర్వేలు కూటమివైపే మొగ్గుచూపాయి. పార్లమెంటు, అసెంబ్లీ స్థానాల్లోనూ కూటమికే మెజార్టీ స్థానాలు దక్కుతాయని స్పష్టంగా వెల్లడించాయి. సర్వేలన్నీ కూటమికే పట్టం కడుతుండటంతో వైసీపీ అభ్యర్థులు అయోమయంలో పడ్డారు. సార్వత్రిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సమాయత్తం కావడం, ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు ఉపక్రమించడం వైసీపీ అభ్యర్థులకు మింగుడు పడటం లేదు. ఆదినుంచి వలంటీర్లే వైసీపీకి ప్రచారకర్తలుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఎన్నికల సంఘం వలంటీర్లను పక్కనబెట్టడం వైసీపీ అభ్యర్థులకు ప్రాణసంకటంగా మారింది. తానొకటి తలిస్తే.. దైవం మరొకటి తలచిందన్నట్లుగా వైసీపీ అభ్యర్థుల పరిస్థితి తయారైందన్న భావన ఆ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

కూటమితో కంగారు



టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితో వైసీపీలో కంగారు మొదలైందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. రాజకీయ విశ్లేషకులు, మేధావివర్గాలు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాయి. సింహం సింగిల్‌గా వస్తుందని అంటూ.. వైసీపీ నేతలు కూటమి నేతల్లో చీలికలు తెచ్చేందుకు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నా, అవి ఫలించడం లేదు. ఇది అధికార వైసీపీని మరింత కుంగుబాటుకు గురిచేస్తోంది. ఐదేళ్ల వైసీపీ పాలన చూసిన అన్ని వర్గాల ప్రజలు టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తును స్వాగతిస్తున్నారు. ఇదే వైసీపీలో అలజడికి ప్రధాన కారణమనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు వైసీపీ అభ్యర్థులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. పైకి 'వై నాట్ 175' అని బీరాలు పలుకుతున్నప్పటికీ.. అంతర్గతంగా అభద్రతాభావంలో కొట్టుమిట్టాడుతున్నట్లు ఆ పార్టీవారే చర్చించుకుంటున్నా రు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లా పర్యటనకొచ్చిన సందర్భాల్లో జిల్లాకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదనే భయం వైసీపీ అభ్యర్థులను వెంటాడుతోంది. ఐదేళ్లల్లో ఒక ప్రాజెక్టును కూడా పూర్తి చేయకపోవడం, ఒక ఎకరాకూ సాగునీరు ఇవ్వకపోవడం, ఒక్క పరిశ్రమనూ తీసుకురాకపోవడం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించకపోవడం వంటి ప్రధాన అంశాలు వైసీపీ అభ్యర్థుల్లో మరింత అలజడికి కారణమవుతున్నాయి. నవరత్నాలు మినహా, జిల్లాకు చెప్పుకోదగ్గ అభివృద్ధి పనిచేయలేదు. ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడమనేది ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సాధారణమని ప్రజలు అంటున్నారు.

కూటమి అభ్యర్థుల్లో కదనోత్సాహం

గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో.. కూటమి అభ్యర్థులు కదనోత్సాహంతో ఉన్నారు. వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేయడంలో కూటమి అభ్యర్థులు దూసుకుపోతున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే తొలివిడతలో జిల్లాలోని 8 నియోజకవర్గాలకుగానూ 6 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. అభ్యర్థులను టీడీపీ అధిష్టానం అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో... రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులు, రాప్తాడులో పరిటాల సునీత, ఉరవకొండలో పయ్యావుల కేశవ్, కళ్యాణదుర్గంలో అమిలినేని సురేంద్రబాబు, తాడిపత్రిలో జేసీ అశ్మిత్ రెడ్డి, శింగనమలలో బండారు శ్రావణిశ్రీ ప్రచార వేగాన్ని పెంచారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పార్టీ శ్రేణులు అదే జోష్‌తో ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.

నేడో.. రేపో.. ఆ రెండు స్థానాలకూ..

జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకుగానూ ఆరు నియోజకవర్గాలకు అధికారికంగా టీడీపీ అధిష్టానం అభ్యర్థులను ఖరారు చేసింది. అనంతపురం అర్బన్, గుంతకల్లు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయడంలో జాప్యం జరుగుతోంది. రెండు రోజుల్లో వీటికీ అభ్యర్థులను అధికారికంగా ప్రకటిస్తారని సమాచారం. గెలుపు గుర్రాల కోసం పార్టీ అధిష్టానం తీవ్ర కసరత్తు చేయడమే జాప్యానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. నేడోరేపో పార్లమెంటు అభ్యర్థి ఎవరనేది అధికారికంగా ప్రకటిస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

ఫలితాలు విడుదల

అనంతపురం సెంట్రల్, మార్చి 19: జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన బీటెక్, ఫార్మసీ పరీక్షల ఫలితాలనను విడుదల చేశామని మంగళవారం డైరెక్టర్ ఎవాల్యుయేషన్ కేశవరెడ్డి, సీఈ చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. జనవరి, ఫిబ్రవరిలో బీటెక్ మూడవ సంవత్సరం ప్రథమ సెమిస్టర్(ఆర్20)రెగ్యులర్‌తోపాటు (15,19) సప్లమెంటరీ నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా ద్వితీయ సెమిస్టర్(ఆర్20,21,15)పరీక్షలు. ప్రథమ, ద్వితీయ సెమిస్టర్(ఆర్15) లాస్ట్‌ఛాన్స్ పరీక్షలు జరిగాయన్నారు. ఎంఫార్మసీ మూడవ సెమిస్టర్(ఆర్22) రెగ్యులర్, సప్లమెంటరీ. (ఆర్17) సప్లమెంటరీతో పాటు ఫార్మాడీ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం(ఆర్17), తృతీయ సంవత్సరం(ఆర్17) అడ్వాన్స్ పరీక్షలు నిర్వహించామన్నారు. ఫార్మాడీ(పీబీ) విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ సంవత్సరం(ఆర్17) అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరిగాయన్నారు. ఫలితాలకోసం www. jntua. ac.in సందర్శించాలని సూచించారు.



టీడీపీలో చేరినవారితో కందికుంట

టీడీపీలోకి 20 కుటుంబాల చేరిక

నంబులపూలకుంట, మార్చి 19: మండలంలోని గోవిందురాజులపల్లికి చెందిన 20 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కదిరి పట్టణంలోని నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ నివాసంలో మంగళవారం వారు పార్టీలో చేరారు. వారికి కందికుంట కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరినవారిలో రెడ్డెప్పరెడ్డి, చిన్నరెడ్డెప్పరెడ్డి, రాము, నడిపిరెడ్డెప్పరెడ్డి, సుధాకర్‌రెడ్డి, శివారెడ్డి, శీనా, శివయ్య, సూరి, రమణప్పనాయుడు, రాజారెడ్డి, మదన్ మోహన్‌రెడ్డి, శ్రీహరినాయుడితోపాటు 20 కుటుంబాల వారు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు అంజనప్పనాయుడు, రెడ్డెప్ప, హనుమంతురెడ్డి, అక్కులప్ప, కొండయ్య, హరిప్రసాద్, రామ్మోహన్ నాయుడు, కుమార్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈ రంగుల పరిస్థితి ఏమిటి..?



వేణుగోపాల్‌నగర్‌లో వైసీపీ రంగుల ట్యాంక్

కొత్తచెరువు, మార్చి 19: మండలకేంద్రంలోని వేణుగోపాల్‌నగర్‌లో నిర్మించిన తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు వైసీపీ రంగులను వేశారు. అయితే ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలవుతున్నా.. ఆ ట్యాంకుకు మాత్రం రంగులను అలాగే ఉంచారు. ఇది అధికారులకు పట్టలేదా అని స్థానికులు పేర్కొంటున్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజాధనంతోనే ప్రభుత్వ ఆస్తులపై పార్టీ రంగులను వేసింది. ఇప్పుడు ఎన్నికల కోడ్ రావడంతో ఆ ట్యాంకుకు రంగులను తొలగించాలంటే మరలా పెయింట్ వేయాలి. ఇందుకు దాదాపు రూ.50 వేల దాకా ఖర్చు అవుతుం ది. అలా అని ట్యాంకుకు ముసుగు వేయలేరు. కనుక ట్యాంకుకు పార్టీ రంగులు వేసేటప్పుడే ఆలోచించి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పుడే ఏమి చేసినా ప్రజల సొమ్మే దుర్వినియోగమవుతుం దని వాపోతున్నారు. కాలనీలో ఇప్పటివరకు విద్యుత్ సౌకర్యం కల్పించలేదని, ట్యాంకులకు, ప్రభుత్వభవనాలకు మాత్రం పార్టీ రంగులు వేసేందుకు ప్రభుత్వం వద్ద డబ్బులు ఉంటాయా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

సత్యసాయి విద్యార్థుల నారాయణ సేవ



అమగొండపాళ్యంలో పండ్లు పంపిణీ చేస్తున్న విద్యార్థులు

పుట్టపర్తి, మార్చి 19: పట్టణంలోని ఈశ్వరమ్మ ఇంగ్లిషు మీడియం పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు మంగళవారం గ్రామాల బాట పట్టి నారాయణసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అమగొండపాళ్యం, రాగపల్లి గ్రామాలకు వెళ్లి ఇంటింటా తిరిగి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే పుట్టపర్తి వృద్ధాశ్రమంలో కూడా నారాయణ సేవ చేపట్టారు.

వృద్ధాశ్రమానికి విద్యార్థుల విరాళం



వృద్ధాశ్రమానికి విరాళం అందజేసిన శారద పాఠశాల విద్యార్థులు

తనకల్లు, మార్చి 19: మండలంలోని కొక్కంటి క్రాస్‌లో ఉన్న శారద పాఠశాలలో 7వతరగతి విద్యార్థులు అన్నమయ్య జిల్లా మదనపల్లిలోని వెలుగు వృద్ధాశ్రమానికి ఒక నెలకు సరిపడా సరుకులకు అయ్యే నగదును విరాళంగా ఇచ్చారు. కరెస్పాండెం ట్ శ్రీవాణితో కలిసి మంగళవారం వారు వృద్ధాశ్రమానికి వెళ్లి నగదును ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. అనంతరం కరెస్పాండెంట్ మాట్లాడుతూ.. వి ద్యార్థులు ముందుకు వచ్చి చందాలు వేసుకుని ఆశ్రమానికి విరాళం అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు సేవాగుణం అలవరచు కోవాలని సూచించా రు. కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు నజీర్, నూర్‌మహ్మద్, శ్రీనివాసులు, నరేష్ ఉన్నారు.

పరిపూర్ణానందస్వామి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

హిందూపురం అర్బన్, మార్చి19: కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామీజీ ఆధ్వర్యంలో మంగళవారం జయహో హిందూపురం పార్లమెంట్, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై నిర్వహించిన బైక్ ర్యాలీ ఘనంగా సాగింది. తొలుత సూగూరు అంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసి అక్కడ నుంచి వంద లాది మంది యువత బైక్ ర్యాలీగా స్వామిజీ వెంట కది లారు. ర్యాలీ అంబేడ్కర్ సర్కిల్‌కు చేరుకోనగా అక్కడ స్వామీజీ మాట్లాడుతూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. హిందూపురం నియోకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా అన్నారు.

పౌష్టికాహారంతో తల్లీబిడ్డ క్షేమం : సీడీపీఓ

మడకశిర రూరల్, మార్చి 19: తల్లి మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉం టుందని ఐసీడీఎస్ సీడీపీఓ నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. మండలంలోని ఎం రంగాపురం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం లో.. సీడీపీఓ మాట్లడుతూ ముఖ్యంగా గర్భిణులు చిరు ధాన్యాలతో పాటు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకో వాలన్నారు. అప్పుడే పుట్టే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటార న్నారు. ఆరోగ్యపరీక్షలు తప్పనిసరిగా చేయించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్, అంగన్‌వాడీ కార్యక్తలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల చందాలతో కల్వర్టు నిర్మాణం

కొత్తచెరువు, మార్చి 19: పేరుకే కొత్తచెరువు మేజర్ పంచాయతీ. ఆదాయం కూడా బాగానే ఉంది. అయితే మౌలిక వసతులు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చాలా చోట్ల డ్రైనేజీలు లేక మురుగు నీరంతా రోడ్లపైకి ప్రవహిస్తోంది. దుర్గంధం వెదజల్లుతుండడంతో ప్రజలు తీవ్ర అసౌర్యానికి గురవుతున్నారు. రోడ్లపై మురుగునీరు నిల్వ ఉంటుండడంతో ప్రజలు రాకపోకలు సాగించలేకపోతున్నారు. ద్విచక్రవాహనాలు, ఆటోలు లాంటివి కూడా తిరగలేని పరిస్థితి. విషయాన్ని పలు మార్లు పంచాయతీ అధికారులకు తెలియజేసినా ఫలితం లేకపోయింది. పెద్ద మసీదు ప్రాంతంలో రోడ్డుపై కాలువ లాగా ఏర్పడి మురుగునీరు పెద్దఎత్తున పారుతోంది. ముస్లింలు మసీదుకు వెళ్లాలన్నా వీలు కాని దుస్థితి. దీంతో మంగళవారం స్థానికులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి చందాలు వేసుకుని కల్వర్టు ఏర్పాటు చేసుకున్నారు.



పెద్దమసీదు వద్ద కల్వర్టు పనులు చేయిస్తున్న దృశ్యం

చంద్రబాబుతోనే భవిష్యత్తు

- ఎన్నికల ప్రచారంలో పల్లె సింధూరారెడ్డి

బుక్కపట్నం, మార్చి 19: భావితరాల భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమని, కనుక ఆయన సీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి పల్లె సింధూరారెడ్డి తెలిపారు. మండలంలోని నారసింహపల్లి, నారసింహపల్లి తండాలో మంగళవారం ఆమె భర్త పల్లె వెంకటకృష్ణకిషోర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పల్లె సింధూర మాట్లాడుతూ.. భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం ఆయనకే సాధ్యమన్నారు. గత టీడీపీ పాలనలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనించిందన్నారు. అదే వైసీపీ వచ్చాక రాష్ట్రం అభివృద్ధిలో చాలా వెనుకబడిందన్నారు. పల్లె రఘునాథరెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత పాలకులు గ్రామాల వైపు కన్నెత్తికూడా చూడడం లేదని మండిపడ్డారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించి వాటి వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నారసింహపల్లి గ్రామంలో తారురోడ్డు, తాగునీటి ట్యాంక్‌లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరగా, తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తొలుత గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ మండలకన్వీనర్ చింతా మల్లిరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీరామిరెడ్డి, నాయకులు లావణ్యగౌడ్, సాకే యశోద, గోపాలపురం గంగాధర్, తెలుగు యువత బాలాజీ, హరి, మనోహర్, చెన్నకేశవులు, శ్రీనివాసులు, గంగిరెడ్డి, మణికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.



నారసింహపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న కూటమి అభ్యర్థి పల్లె సింధూరారెడ్డి

వైసీపీని సాగనంపుదాం: మాజీ మంత్రి పల్లె



ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, కార్యకర్తలు

కదిరి: రాష్ట్రంలో ఐదేళ్ల అరాచక పాలన సాగించిన వైసీపీని ఇక ఇంటికి సాగనంపుదామని మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. అమడగూరు మండలకేంద్రంలో మంగళవారం ఆయన కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ విజయానికి తోడ్పాటునందించాలని కోరారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లే నాయకుడు చంద్రబాబే నన్నారు. వైసీపీ ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదన్నారు. అరాచక పాలనే సాగించిందన్నారు. ఈ ప్రభుత్వాన్ని సాగనంపుదామని అన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ప్రజలు పలు సమస్యలను పల్లె దృష్టికి తీసుకురాగా, తమ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

టీడీపీలోకి పలువురి చేరిక

అమడగూరు మండలంలోని మహమ్మదాబాద్‌కు చెందిన ఆంజనేయులు, చలపతి, సాయితేజ, దినేష్, ఆవుల వెంకటేష్, శ్రీరాములతోపాటు పది కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. చేరినవారికి పల్లె పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ క్రిష్ణమూర్తి, నాయకులు క్రిష్టారెడ్డి, రామచంద్ర, గోవిందు, రామకృష్ణ, రెడ్డెప్ప, కుమార్‌రెడ్డి, రాజారెడ్డి, గాయత్రి, లావణ్య, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో పోలీసుల కవాతు



ధర్మవరంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు



గాండ్లపెంటలో..

ధర్మవరం, మార్చి 19: వచ్చే ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం సూచించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలను నిర్వహించాలన్న లక్ష్యంతో కేంద్రసాయుధబలగాలతో కలిసి ధర్మవరం పట్టణంలో పలు ప్రాంతాలలో ఆయన మంగళవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలన్నారు. సమస్యలు ఏర్పడితే అధికారుల దృష్టికి తేవాలని తెలిపారు.

గాండ్లపెంట: మండలంలోని పలు ప్రాంతాల్లో ఎస్‌ఐ కృష్ణవేణి ఆధ్వర్యంలో పారా మిలటరీ సిబ్బంది మంగళవారం కవాతు నిర్వహించారు. మండలకేంద్రంతో పాటు రెక్కమాను, కటారుపల్లి గ్రామాల్లో కవాతు చేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరూ ఘర్షణలు పడకూడదన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గోపురం మీద నుంచి పడి కార్మికుడి మృతి



జాషువా (ఫైల్)

కదిరి, మార్చి 19: పట్టణంలోని ఖాద్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని దక్షిణ గోపురంపైన అలంకరణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు జారి పడి కార్మికుడు మృతి చెందాడు. ఘటనపై పట్టణ ఎస్‌ఐ బాబ్‌జాన్ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన జాషువా అలంకరణలు చేయడానికి టీమ్ సభ్యులతో కలిసి కదిరికి వచ్చారు. ఆలయంలోని దక్షిణ గోపురంపై మంగళవారం అలంకరణ పనులు చేస్తుండగా.. ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని తోటి కార్మికులు, ఆలయ సిబ్బంది హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్సకోసం అనంతపురం తరలిస్తుండగా.. మార్గ ం మధ్యలో మృతి చెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఘటనా స్థలాన్ని డీఎస్పీ శ్రీలత పరిశీలించారు.

బండలు పడి ముగ్గురు కూలీలకు తీవ్రగాయాలు



ప్రమాదంలో గాయడిన కూలీలు

ఓబుళదేవరచెరువు, మార్చి 19: మార్బుల్ బండలను అన్‌లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు బండలు మీద పడడంతో ముగ్గురు కూలీలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలకేంద్రంలోని వశిష్ట ఇంగ్లిషు మీడియం పాఠశాల సమీపంలో మార్బుల్ బండలను వ్యాపార నిమిత్తం నిల్వ చేశారు. కాగా మంగళవారం లారీలో బండల లోడ్ రావడంతో కొందరు కూలీలు వాటిని అన్‌లోడ్ చేసేందుకు వచ్చారు. బండలను లారీలోంచి దించుతుండగా ప్రమాదవశాత్తు జారి ముగ్గిరి కాళ్లమీద పడ్డాయి. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. నల్లమాడకు చెందిన హరి, నాగరాజుతో పాటు నంద్యాలకు చెందిన సల్మాన్ గాయపడ్డారు. స్థానికులు హరి, నాగరాజును ప్రైవేటు వాహనంలో పుట్టపర్తికి , సల్మాన్‌ను 108లో కదిరి ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు.

రూ.కోట్లలో పేరుకున్న పన్ను బకాయిలు

- మున్సిపాలిటీలో ఆస్తి, నీటిపన్నులు భారీగా పెండింగ్
- వసూళ్లలో నిమగ్నమైన అధికారులు
- నెలాఖరులోగా రాబట్టేరా?

ధర్మవరం, మార్చి 19: మున్సిపాలిటీలోని ప్రజలు ఆస్తి, కొళాయి పన్నులు సక్రమంగా చెల్లిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. అలా చెల్లించకపోతే మున్సిపల్ అభివృద్ధి కుంటు పడుతుంది. ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో కోట్లలో ఆస్తి, నీటిపన్ను బకాయిలు పేరుకుపోయాయి. ఇప్పటికే అధికారులు బకాయి పడ్డ వారి వద్దకు వెళ్లి కొళాయి కనెక్షన్లు తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ నెల ఆఖరు నాటికి పన్నుల వసూలు పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకుని మున్సిపల్, రెవెన్యూ అధికారులు పట్టణ వార్డుల్లో తిరుగుతున్నారు. పట్టణంలో 40 వార్డులు ఉన్నాయి. దాదాపు 40 వేల గృహాలు ఉన్నాయి. రూ.10 వేలకు పైగా ఉన్న వారికి నోటీసులు జారీ చేస్తూ పన్ను వసూళ్లకు అధికారులు శ్రీకారం చుట్టారు. వారి రికార్డుల ప్రకారం ఆస్తి పన్ను రూ.8,94,89,254 వసూలు కావాల్సి ఉండగా, రూ.4,43,28,766 వసూలైంది. ఇంకా రూ.4,51,60,488 రావాల్సి ఉంది. అదేవిధంగా నీటి పన్ను రూ. 8,43,36,977ఉండగా, రూ.3,40,71,090 వసూలు చేశారు. ఇంకా రూ. 5,02,65,887 రావాల్సి ఉంది. అదే విధంగా ఖాళీ స్థలాలకు సంబంధించి పన్ను రూ.65,70,553కు గాను రూ.18,42,509వసూలైంది. ఇంకా రూ.47,28,144 రావాల్సిఉంది. ప్రభుత్వ కార్యాలయాల పన్ను కోట్లలో చెల్లించాల్సి ఉంది. ఆ శాఖాధికారులు పన్ను చెల్లింపుపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, ప్రజలు కూడా సహకరించి ఆస్తి, నీటి పన్నును చెల్లించాల్సిన వసరం ఎంతైనా ఉంది. వీటిపై అధికారులు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.



ధర్మవరం మున్సిపల్ కార్యాలయం

వందశాతం వసూళ్లకు కృషి చేస్తున్నాం



మున్సిపాలిటీ ఆస్తి, నీటి పన్నులు వందశాతం వసూళ్లు చేసేందుకు ప్రత్యేక దృష్టిసారించాం. పన్నుల వసూళ్లకోసం పది ప్రత్యేక బృందాలను నియమించాం. ఈనెల 31లోగా పన్నులు మొత్తం చెలిస్తే వడ్డీరాయితీ వర్తిస్తుంది. బకాయిలు చెల్లించకుంటే కొళాయికనెక్షన్ కట్ చేస్తాం. మున్సిపల్ సిబ్బందితో పాటు వార్డు సచివాలయ సిబ్బందిని పన్నుల వసూలు బృందాల్లో పనిచేస్తున్నారు. కావున ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి.

- రాంకుమార్, మున్సిపల్ కమిషనర్

పరీక్ష కేంద్రాల తనిఖీ

గాండ్లపెంట, మార్చి19 : మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, కస్తూరిబా పాఠశాలలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను డీఈఓ మీనాక్షి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి గదికి వెళ్లి విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు. అలాగే వారికి కల్పించిన మౌలిక వసతులపై స్థానిక అధికారులను ఆరాతీశారు. రెండో రోజు హిందీ పరీక్ష నిర్వహించారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 255మందికిగాను 15మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

ఆటో బోల్తా- యువకుడికి గాయాలు

నల్లచెరువు, మార్చి19: మండలకేంద్రం సమీపంలోని పాత రైల్వేస్టేషన్ వద్ద మంగళవారం ఆటో బోల్తా పడి ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రమణప్పగారిపల్లికి చెందిన పవన్‌కుమార్ టమోటాలను ఆటోలో కదిరి మార్కెట్‌కు తరలిస్తున్నాడని, కాగా పాత రైల్వేస్టేషన్ వద్ద ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి ఆటో బోల్తా పడిందని తెలిపారు. ప్రమాదంలో ఆటో నడుపుతున్న అతడికి తీవ్ర గాయాలయ్యాయన్నారు. ఎస్‌ఐ కేఎం లింగన్న సంఘటాన స్థలాన్ని పరిశీలించారు.

పంటరుణాలు రెన్యువల్ చేసుకోండి

ఓబుళదేవరచెరువు, మార్చి 19: రైతులు పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని ఓడీసీ సహకార సంఘం చైర్మన్ ఎద్దుల రామసుబ్బారెడ్డి, సీఈఓ రామ మోహన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సొసైటీ పరిధిలో రుణాలు తీసుకున్న రైతులు ఈనెల 30వ తేదీ లోపు వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలన్నారు. సకాలంలో రెన్యూవల్ చేసుకుంటే ప్రభుత్వ రాయి తీ వర్తిస్తుందన్నారు. వన్‌బీ అడంగల్, ఆధార్, రెండు పాస్‌ఫొటోలు అందించి రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు.

వ్యక్తిపై దాడి - ముగ్గురిపై కేసు నమోదు

కదిరిఅర్బన్, మార్చి 19: మండలంలోని చవిటితండాకు చెందిన తిరుపాల్‌నాయక్, అతని భార్య కళావతి, కుమారుడు బాబునాయక్ తనపై దాడి చేశారని అదే గ్రామానికి చెందిన చంద్రానాయక్ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చంద్రానాయక్‌కు సమీప బంధువైన తిరుపాల్ నాయక్‌కు భూ తగాదాలున్నాయి. ఈ క్రమంలో మంగళవారం చంద్రానాయక్‌పై తిరుపాల్‌నాయక్, అతని భార్య, కుమారుడు కట్టెలతో దాడిచేసి, గాయపరిచారు. దీంతో గాయపడిన చంద్రనాయక్‌ను స్థానికులు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రజాగళం సభ భద్రతలో పోలీసులు విఫలం

విచారణ చేపట్టాలి : టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే

పెనుకొండ, మార్చి 19: ప్రధాని నరేంద్రమోదీ హాజరైన చిలకలూరి పేట, బొప్పాడి ప్రజాగళం సభ భద్రత వషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై చీఫ్ ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... లక్షలాది మంది జనం తోసుకుంటుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సం కేతమన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి తొలి ఎన్‌డీఏ సభ నభూతో నభవిష్యత్తన్నట్లు విజయవంతంగా ముగిసిందన్నారు. మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేశారన్నారు. ట్రాఫిక్ జామ్‌వల్ల వేలాది మంది సభకు రాలేకపోయారన్నారు. వైసీపీ ప్రభు త్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో ఆ సభను చూస్తే తెలుస్తుందన్నారు. ఈ అరాచక పాలనను అంతమొందిద్దామని ప్రధాని పిలుపునిచ్చారన్నారు. లక్షలాది మంది హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రతా ఇదేనాఅంటూ తీవ్ర స్థాయిలో విమర్శించారు. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయిందన్నారు. స్వయంగా ప్రధాని హాజరైన సభలో జనం తోసుకుంటుంటే నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా అని ప్రశ్నించారు. సీఎం జగన్‌రెడ్డి ప్రభుత్వంతో పాటు అందులో పనిచేసే కొందరు అధికారులు ఉద్దేశ్యపూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసే, బీజేపీ కూటమిదే విజయమని తెలిపారు.

నిష్పక్షపాత ఎన్నికలకు రంగం సిద్ధం : సబ్‌కలెక్టర్

పెనుకొండ టౌన్, మార్చి 19: త్వరలో జరుగునున్న సార్వత్రిక ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసినట్లు సబ్‌కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపూర్వభరత్ తెలిపారు. ఆయన సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో అన్ని పార్టీల నా యకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను నివృత్తి చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నం దును నియోజక వర్గంలోని ఏ కార్యక్రమమైనా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమతితో జరగాలన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ఏ ప్రాంతానికి వెళ్తారో దానికి సంబంధించి ముందస్తు అనుమతులు తీసుకో వాలన్నారు. ఎలాంటి అభ్యంతరాలున్నా సెల్ ఫోన్ నంబర్ 9059417612కు కాల్ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో పలువురు తహసీల్దార్‌లు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తదితరులు ఉన్నారు.

టీడీపీ కార్యకర్తల మృతికి పల్లె నివాళి

పుట్టపర్తి, మార్చి 19: జిల్లా కేంద్రంలోని పెద్దబజారులో టీడీపీ కార్యకర్త చాకలి వెంకటేశ్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి వెళ్లి అతడి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి భార్యకు ఆర్థిక సాయం అందజేశారు. బ్రాహ్మణపల్లితండాలో అనారోగ్యంతోనే మృతి చెందిన కిశోర్ నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అదేగ్రామంలోనే ఇటీవల మరణించిన లక్ష్మణ్‌నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ఉంటామని భరోసా ఇచ్చారు. పల్లె వెంట టీడీపీ పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, నాయకులు అంబులెన్స్ రమేశ్ ఉన్నారు.



చాకలి వెంకటేశ్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీమంత్రి పల్లె

నిష్పక్షపాత ఎన్నికలకు రంగం సిద్ధం : సబ్‌కలెక్టర్

పెనుకొండ టౌన్, మార్చి 19: త్వరలో జరుగునున్న సార్వత్రిక ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసినట్లు సబ్‌కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపూర్వభరత్ తెలిపారు. ఆయన సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో అన్ని పార్టీల నా యకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను నివృత్తి చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నం దున నియోజక వర్గంలోని ఏ కార్యక్రమమైనా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమతితో జరగాలన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ఏ ప్రాంతానికి వెళ్తారో దానికి సంబంధించి ముందస్తు అనుమతులు తీసుకో వాలన్నారు. ఎలాంటి అభ్యంతరాలున్నా సెల్‌ఫోన్ నంబర్ 9059417612కు కాల్ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో పలువురు తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తదితరులు ఉన్నారు.

పరిపూర్ణానందస్వామి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



అంబేడ్కర్ సర్కిల్‌లో మాట్లాడుతున్న స్వామీజీ

హిందూపురం అర్బన్, మార్చి19: కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామీజీ ఆధ్వర్యంలో మంగళవారం జయహో హిందూపురం పార్లమెంట్, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై నిర్వహించిన బైక్ ర్యాలీ ఘనంగా సాగింది. తొలుత సూగూరు అంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసి అక్కడ నుంచి వంద లాది మంది యువత బైక్ ర్యాలీగా స్వామిజీ వెంట కది లారు. ర్యాలీ అంబేడ్కర్ సర్కిల్‌కు చేరుకొనగా అక్కడ స్వామీజీ మాట్లాడుతూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. హిందూపురం నియోకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా అన్నారు.

పౌష్టికాహారంతో తల్లీబిడ్డ క్షేమం : సీడీపీఓ

మడకశిర రూరల్, మార్చి 19: తల్లి మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉం టుందని ఐసీడీఎస్ సీడీపీఓ నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. మండలంలోని ఎం రంగాపురం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం లో... సీడీపీఓ మాట్లడుతూ ముఖ్యంగా గర్భిణులు చిరు ధాన్యాలతో పాటు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకో వాలన్నారు. అప్పుడే పుట్టే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటార న్నారు. ఆరోగ్యపరీక్షలు తప్పనిసరిగా చేయించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు : సీఐ

గుడిబండ, మార్చి 19: చట్టాన్ని అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ రాజశేఖర్ హెచ్చరించారు. ఆయన మంగళవారం గుడిబండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఎస్ రాయాపురానికి చెందిన నాగరత్నమ్మ, నాగేంద్రప్ప... జీఎన్ తండా గ్రామానికి చెందిన లక్ష్మానాయక్ కుటుంబ సభ్యులపై పొలం తగాదా విషయంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇరువర్గాల వారని సీఐ పిలిపించి మాట్లాడారు. భూతగాదాలను గొడవపడకుండా సున్నితంగా పరిష్కరించుకో వాలని సూచించారు. ఇరు వర్గాలకు నచ్చజెప్పారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేశారు. కేసుల పురోగతి తదితర విషయాలపై ఎస్ మునిప్రతాప్‌తో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

టీడీపీ కార్యకర్త మృతి

నివాళులర్పించిన బీకే, టీడీపీ నాయకులు

రొద్దం, మార్చి 19: మండలకేంద్రానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త ఈడిగ భీమయ్య(70) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి, పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి సవిత భర్త వెంకటే శ్వర్లు మృతుడి ఇంటి వద్దకు వెళ్లారు. భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యు లను పరామర్శించారు. టీడీపీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. వారి వెంట టీడీపీ నాయకులు మాధవ నాయుడు, నరసింహులు, చిన్నప్పయ్య, వెంకటరామి రెడ్డి, వాల్మీకి చంద్రశేఖర్, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షు రాలు సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

కారు, ఆటో ఢీ - డ్రైవర్‌కు గాయాలు

మడకశిర రూరల్, మార్చి 19: మండలంలోని తడకలపల్లి వద్ద మడకశిర- హిందూపురం ప్రధాన రహ దారిలో కారు, ఆటో ఢీ కొనడంలో ఆటో డ్రైవర్‌కు తీవ్రగా యాలయ్యాయి. బంధువులు అందించిన వివరాలిలా ఉన్నాయి. మడకశిరకు చెందిన అంజనేయులు తన చెడిపోయిన ఆటోను హిందుపురంలో మరమ్మతులు చే యించుకొని మంగళవారం మధ్యాహ్నం మడకశిరకు వస్తున్నాడు. అమరాపుం నుంచి హిందూపురం వెళ్తున్న కారు, ఈ ఆటో తడకలపల్లి వద్ద ఢీకొన్నాయి. ప్రమాదంలో ఆటో దెబ్బతింది. డ్రైవర్ అంజనేయులుకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని మడకశిర ఆసుప త్రికి తరలించి ప్రథమ చికిత్సలు అందించారు అనంత రం మెరుగైన వైద్య కోసం హిందూపురం ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు.

రెండు కార్లు ఢీకొని ఇద్దరికి గాయాలు

రొళ్ల, మార్చి 19: మండలంలోని జాతీయ రహదారి కూడలిలో మలుపు వద్ద మంగళవారం రెండు కార్లు ఢీకొ నగా ఇద్దరు గాయపడ్డారు. కర్ణాటక రాష్ట్రం శిరా నుంచి వస్తున్న కారు, అగళి మండలం మధూడి నుంచి వస్తున్న మరోకారు మలుపువద్ద ఢీకొన్నాయి. ఈప్రమాదంలో ఇ ద్దరికి గాయాలయ్యాయి. స్వల్పంగా గాయపడిన వేణు, సురేష్‌ను స్థానికులు రొళ్ల పీహెచ్‌సీకి తరలించారు. ఈవిషయాన్ని తెలుసుకొన్న ఎస్ఐ రాజశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



ప్రమాదానికి గురైన కార్లు



పెనుకొండలో బీకేకు అభినందనలు తెలుపుతున్న సవిత తదితరులు



బీకే కార్యాలయం వద్ద బాణసంచా పేల్చుతున్న టీడీపీ శ్రేణులు

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

బీకేకి పురం పార్లమెంటు టిక్కెట్ కేటాయింపు ప్రసారంపై హర్షం

పెనుకొండ/ పెనుకొండ టౌన్(సోమందేపల్లి)/గోరంట్ల, మార్చి 19 : తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి పేరును అధిష్టానం ఖరారు చేసినట్లు మంగళవారం ఉదయం ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి చానల్‌లో ప్రసారం కావడంతో పెనుకొండలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు అంబరాన్నంటాయి. నియోజకవర్గానికి చెందిన నా యకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాది మంది పెనుకొండలోని బీకే పార్థసారథి కార్యాలయం వద్దకు చేరుకున్నారు. పెద్దఎత్తున బాణసంచా పేల్చి చంద్రబాబు జిందాబాద్, బీకే జిందాబాద్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కార్యాలయంలో పార్థసారథిని కలిసి ఆయనకు పూల మాలలు, పుష్పగుచ్ఛాలు శాలువలు కప్పి, మిఠాయిలుతినిపిం అభినందనలు తెలిపారు. పెనుకొండ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత, జీవీపీ నాయుడు, నాయకులు వెంకటరాముడు, కేశవయ్య, రొద్దం నరసింహులు, సుబ్బరత్నమ్మ, గాయిత్రి, గుట్టూరు నాగరాజు, నియోజకవర్గానికి చెందిన నాయకులు బీకేకు అభినందనలు తెలిపారు. మహిళలు, వికలాంగులు సంతోషం పట్టలేక బీకే పార్థసారథిని కలవడానికి వచ్చి ఆయనకు అభినందనలు తెలిపారు. మండలకేంద్రమైన సోమందేపల్లిలో కత్తి మారుతి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. మాజీ ఎంపీటీసీ మూర్తి, మల్లికార్జున, మధు, గంగాధర్, సోము తదితరులు పాల్గొన్నారు. గోరంట్లలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. పార్టీ అభిమాని, పూల వ్యాపారి పవిత్ర సొంత ఖర్చులతో ప్రధాన రహదారిపై బాణసంచా పేల్చారు. టీడీపీ మండల కన్వీనర్ సోమశేఖర్, కొత్తపల్లి నరసింహులు, ఆశ్వత్థరెడ్డి ఆధ్వర్యంలో వినాయక ఆలయం వద్ద 101 టెంకాలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ప్రధాన రహదారిపై ప్రదర్శన జరుపుతూ గాంధీ సర్కిల్, బస్టాండ్ కూడలిలో పెద్దఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.



గోరంట్ల బస్టాండ్ కూడలిలో బాణసంచా పేల్చుతున్న నాయకులు



సోమందేపల్లిలో సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపడమే లక్ష్యం

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్



విలేకరులతో మాట్లాడుతున్న సునీల్‌కుమార్

మడకశిరటౌన్, మార్చి 19: ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర అభివృద్ధిపై కోలుకోలేని దెబ్బ కొట్టార ని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ విమర్శించారు. వైసీపీ ప్రభుత్వాన్ని సాగనం పితేనే రాష్ట్రానికి భవిష్యత్తు అన్నారు. పట్టణం లోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆ యన విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభు త్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. క్షేత్రస్థాయిలో ముఖ్యమంత్రి జగన్ చేసిన అక్ర మాలను, అవినీతిని ఎత్తిచూపుతూ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వైసీపీ వైఫల్యాలను ఎండగడదామని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోను, నియోజక వర్గంలోను గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్పితే వైసీపీ అధికా రంలోకి వచ్చాక శూన్యం అన్నారు. నియోజకవర్గంలో బుధవారం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని చంద కచర్ల గ్రామంలో బుధవారం ఉదయం 9.10కి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి, 10 గంటల నుంచి ప్రచారాన్ని ప్రారంభిస్తామని తెలి పారు. అనంతరం 11 గంటలకు భీమరాయనపల్లి, 12కు కొత్త లం, మధ్యాహ్నం 3 గంటల నుంచి వరుసగా మరువపల్లి, దిగు వ అచ్చంపల్లి, ఎగువ అచ్చంపల్లి, జమ్మానపల్లి, తురకవాండ్ల పల్లి, గౌడనహళ్లిలో రాత్రి 7గంటల వరకు ప్రచారం నిర్వహించ నున్నట్లు తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏ ఒక్క శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదన్నారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఈ ప్రభుత్వంలో ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రజలకు మేలు జరుగుతుందనే విషయాన్ని ప్రజలకు వివరిద్దామని పిలుపు నిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు కిష్టప్ప, రాజగోపాల్ తదితరులు ఉన్నారు.

రెండోరోజు ప్రశాంతంగా పది పరీక్షలు

పలువురు విద్యార్థుల గైర్హాజరు

పెనుకొండ, మార్చి 19: పదోతరగతి పరీక్షలు పట్టణంలోని మూడు కేంద్రాల్లో మంగళవారం ప్రశాంతగా జరిగినట్లు ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు. రెండో రోజు హిందీ పరీక్షకు 17మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఏ సెంటర్‌లో 167మందికి గాను పది మంది, బీ సెంటర్‌లో 204మంది విద్యార్థులకుగాను ఐదుగురు, ప్రభుత్వ బాలికల పాఠశాలలో 189 మందికి గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.

గోరంట్ల: పట్టణంలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్న పది హిందీ పరీక్షకు 31మంది విద్యార్థులు మంగళవారం గైర్హాజరైనట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు. శ్రీవివేకాంద పాఠశాలలో 223మందికి 219 మంది, శ్రీచైతన్య ఏ సెం టర్‌లో 192కి గాను 185 మంది, బీ సెంటర్‌లో 127కు గాను 122 మంది హాజరయ్యారు. న్యూ మాంటిసోరీలో 233కుగాను 225 మంది, ప్రభుత్వ బాలుర పాఠశాలలో 186కుగాను 179 మంది పరీక్షలు రాశారు. బాలికల ఉన్నత పాఠశాలలో 118కిగాను అందరూ హాజరైనట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు. మొత్తం 1079మందికి 1048మంది హాజరయ్యారు. ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నతపాఠశాలలో పరీక్షా కేంద్రాలను తహసీల్దార్ అక్బల్‌బాషా తనిఖీ చేశారు.

లేపాక్షి: పదోతరగతి పరీక్షలు మండల కేంద్రంలోని నాలుగు కేంద్రాల్లో మం గళవారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 722మంది విద్యార్థులు పరీక్షలు రా యాల్సి ఉండగా 699మంది హాజరైనట్లు, 23 మంది గైర్హాజరైనట్లు ఎంఈఓ నాగ రాజునాయక్ తెలిపారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు.

చెరువులకు రాని హంద్రీనీవా నీరు



నీరు లేక ఎండిపోయిన సానిపల్లి చెరువు

రొద్దం, మార్చి 19: మండలంలోని చెరువులకు ప్రభుత్వం ఈ యేడాది హంద్రీనీవా నీటిని సరఫరా చేయకపోవడంతో... ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి సంవత్సరం గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి హంద్రీనీవా కాలువ ద్వారా మండలంలోని చెరువులకు నీరు వదిలేవారు. అయితే రెండేళ్లుగా వైసీపీ ప్రభుత్వం చుక్క నీరు కూడా సరఫరా చేయకపోవడంతో ఆయా గ్రామాల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత యేడాది అధిక వర్షాల కారణంగా వంకలు, వాగులు పొంగి పొర్లగా చెరువులు మరువ పారాయి. అయితే సంత్సర కాలంగా తీవ్ర వర్షభావ పరిస్థితు వల్ల చెరువుల్లో చుక్కనీరు లేక ఎండుముఖం పట్టాయి. ప్రభుత్వం హంద్రీనీవా నీటి ద్వారా చెరువులకు నీరందించి తాగు, సాగునీటి సమస్య తీరుస్తుందన్న రైతులు, ప్రజల ఆశలు అడియాశలయ్యాయి. రొద్దం మండలంలోని తురకలాపట్నం, సానిపల్లి, రొద్దం పెద్దచెరువు తదితర చెరువులకు ఎల్‌జీబీ నగర్ ప్రాంతంలోని హంద్రీనీవా కాలువ ద్వారా నీరందించేవారు. ప్రభుత్వం నీరు సరఫరా చేయక, వరుణదేవుడు కరుణించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో చెరువులన్నీ బోసిపోయాయని ప్రస్తుతం తాగు, సాగునీటి కోసం ఇబ్బందులు తప్పవని గ్రామీణులు ఆందళన వ్యక్తం చేస్తున్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన



సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తున్న టీడీపీ నాయకులు

రొళ్ల, మార్చి 19: మండలంలోని మల్లినమడుగులో మంగళవారం టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికార కన్వీనర్ వీఎం పాండురంగప్ప, జిల్లా కార్యదర్శి రవిభూషణ్ ఆధ్వర్యంలో టీడీపీ శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుంచిటిగ వక్కలిగ డైరెక్టర్ నారాయణప్ప తదితరులు టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు రత్నమ్మ, టీడీపీ నాయకులు యంజారప్ప, శాంతమ్మ, రమేష్, మీనాక్షి, సిద్దేగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు

హిందూపురం అర్బన్, మార్చి 19: విద్యార్థుల జీవితాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు పేర్కొ న్నారు. వారు మంగళవారం పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాల వద్ద ఆందోళన నిర్వహించారు. విద్యార్థులను వేధిస్తే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సంద ర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం ఇప్పటి వరకు విద్యాదీవెన మొత్తాన్ని విద్యార్థుల తల్లుల ఖాతాలో జమచేయలేదన్నారు. దీంతో విద్యార్థులు కళాశాల ఫీజులు చెల్లించలేదన్నారు. ప్రభుత్వం సకాలంలో చెల్లించి ఉంటే విద్యార్థులు కళాశాల ఫీజును చెల్లించేవారన్నారు. డిగ్రీ చదివే ప్రతి విద్యార్థి విద్యా దీవెన ఆధారంతోనే చదువులు కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం విద్యాదీవెన జయచేయకపోవడంతో కళాశాల ఫీజు చెల్లించలేదన్నా రు. అయితే కళాశాల ఫీజు కడితేనే పరీక్ష ఫీజు కట్టించుకుంటామని కళాశాల యాజమాన్యం తెలుపడంతో విద్యార్థులు అయోమయంలో పడ్డారన్నారు. కళాశా ల ఫీజుతో సంబంధం లేకుండా పరీక్ష ఫీజు కట్టించుకోవాలన్నారు. 2,4,6 సెమి స్టర్లకు ఫీజు కట్టేందుకు ఈనెల 20న ఆఖరన్నారు. ఆ తరువాత అపరాధ రుసుము చెల్లించాలన్నారు. కాబట్టి విద్యార్థులకు ఎటువంటి అంక్షలు లేకుండా పరీక్షా ఫీజులు కట్టించుకోవాలని, అలా కట్టించుకోని కళాశాలలపై ఎస్కేయూ అ ధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి, నాయకులురాజు, బాబా, ఫక్రుద్దీన్, దేవరాజ్, వేణు, రంగ, హరీష్, బాలాజీ, దర్శన్, పవన్, రంగప్ప, నరసింహ, సాయిరాం తదితరులు ఉన్నారు.

హెచ్‌డీ హళ్లి తండాలో తీవ్ర తాగునీటి ఎద్దడి

20 రోజులుగా ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

అగళి, మార్చి 19 : మండలంలోని హెచ్‌డీ హళ్లిలో వంద కుటుంబాలు ఉండగా, 400మంది జనాభా ఉంది. అగళి మండలంలో కర్ణాటక సరిహద్దులోని హెచ్‌డీ హళ్లి తండావాసులు 20రోజులుగా తాగునీటి ఎద్దడితో అలమటిస్తున్నారు. తాగునీటి కోసం కిలోమీటరు దూరం వెళ్లి వ్యవసాయ బోర్లలో నీరు తెచ్చుకోవా ల్సిన పరిస్థితి దాపురించిందని ఆ తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ మంగళవారం ఆ గ్రామ మహిళలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామ ప్రధాన కూడలిలో ఖాళీ బిందెల తో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న తాగునీటి బోరుకు మరమ్మతులు చేయించినా ప్రయోజనం లేదన్నారు. అందులో నీటి మట్టం బాగా తగ్గిపోవడంతో చుక్కనీరు రావడం లేదన్నారు. దీంతో 20 రోజులుగా తాగునీటికి అవస్థలు పడుతున్నామని తెలిపారు. అయినా సంబం ధిత అధికార యంత్రాంగం చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దీనికి తోడు గ్రామంలో ఉపాధి పనులు కూడా సక్రమంగా కల్పించడం లేదన్నారు. దీంతో కుటుంబ పోషణ మరింత భారమైందన్నారు. తమ సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదని, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలోకి ఒక్క రాజకీయ నాయకుడు కూడా రాకూడదని వారు మండిపడ్డారు. గ్రామంలో అన్ని సౌకర్యా లు ఎవరు కల్పిస్తే వారికి తమ మద్దతు ఉంటుందన్నారు. లేకపోతే ఎన్నికలనే బహిష్కరిస్తామన్నారు.

ప్రజాగళం సభ భద్రతలో పోలీసులు విఫలం

విచారణ చేపట్టాలి: టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే

పెనుకొండ, మార్చి 19: ప్రధాని నరేంద్రమోదీ హాజరైన చిలకలూరిపేట, బొప్పాడి ప్రజాగళం సభ భద్రత వషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీ సు ఉన్నతాధికారులపై చీఫ్ ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి డిమాండ్ చేశారు. ఆయన మంగళ వారం స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... లక్షలాది మంది జనం తోసుకుంటుంటే నియంత్రిం చా ల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సం కేతమన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి తొలి ఎన్‌డీఏ సభ నభూతో నభవిష్యత్తన్నట్లు విజయవంతంగా ముగిసిందన్నారు. మూడు పార్టీల కార్య కర్తలు, అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేశారన్నారు. అయితే ట్రాఫిక్ జామ్‌వల్ల వేలాది మంది సభకు రాలేకపోయారన్నారు. వైసీపీ ప్రభు త్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో ఆ సభను చూస్తే తెలుస్తుందన్నారు. ఈ అరాచక పాలనను అంతమొందిద్దామని ప్రధాని పిలుపునిచ్చారన్నారు. లక్షలాది మంది హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రతా ఇదేనాఅంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. కిలోమీటర్ల మేర ట్రాపిక్ జామ్ అయిందన్నారు. స్వయంగా ప్రధాని హాజరైన సభలో జనం తోసుకుంటుంటే నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా అని ప్రశ్నించారు. సీఎం జగన్‌రెడ్డి ప్రభుత్వంతో పాటు అందులో పనిచేసే కొందరు అధికారులు ఉద్దేశ్యపూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసే, బీజేపీ కూటమిదే విజయమన్నారు.


పెనుకొండ టౌన్: ప్రధాని నరేంద్రమోదీ హాజరైన చిలకలూరిపేట, బొప్పాడి ప్రజాగళం సభ భద్రత వైఫల్యంపై విచారణ చేపట్టాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత డిమాండ్ చేశారు. ఆమె మంగళవారం టీడీపీ స్థానిక కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సవిత మాట్లాడతూ... ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున టీడీపీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ప్రజాగళం సభలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై ఎన్నికల కమిషన్ తక్షణ మే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, టీడీపీ మండల మాజీ కన్వీనర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఎద్దుల బండిని ఢీకొన్న కారు

ఒకరి మృతి - మరొకరికి తీవ్ర గాయాలు

హిందూపురం అర్బన్, మార్చి19: మండలంలోని కొట్నూరులో మంగళవారం రాత్రి రోడ్డు పక్కన నిలిపిఉన్న ఎద్దుల బండిని ఇన్నోవా వాహనం ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా... వారిలో ఒకరికి భుజం ఎముక విరిగినట్లు డాక్టర్ చరణ్ తెలిపారు. కొట్నూరులో రోడ్డు పక్కన నిలిపి ఉన్న ఎద్దుల బండిపై నాగేంద్ర, సునీల్, బాబు అనే ము గ్గురు కూర్చుని ఉన్నారు. హిందూపురం వైపు నుంచి పెనుకొండ వైపు వెళ్తున్న ఇన్నోవా కారు ఆ బండిని ఢీకొని పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొంది. ట్రాన్స్‌ఫార్మర్ పూర్తిగా ధ్వంసమైంది. ఎద్దులబండిపై ఉన్న ముగ్గురూ గాయపడ్డారు. వారిని స్థానికులు 108 వాహ నంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించి నాగేంద్ర, సునీల్‌ను మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు రెఫర్ చేశారు. ఇందులో నాగేంద్ర పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. అయితే గౌరిబిదనూరు వద్దకు వెళ్లేసరికి మార్గమధ్యలో నాగేంద్ర(30) మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడికి రెండు నెలల కిందటే పెళ్లి జరిగినట్లు తెలిసింది. కారు డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.





వెంకటరెడ్డిపల్లి సచివాలయంపై వైసీపీ జెండా గుర్తు, సచివాలయంలో నవరత్నాల బోర్డు తొలగించని దృశ్యం

ఎన్నికల కోడ్ అమలు ఏదీ..?

పెనుకొండ రూరల్/ గుడిబండ, మార్చి 19 : సార్వత్రిక ఎన్నికలకు నగారా మోగినా పెనుకొండలో అధికారులు ఎన్నికల నియమావళిని పాటిం చలేదు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి మూడు రోజులైనా పెనుకొండ మండ లంలోని వెంకటరెడ్డిపల్లి సచివాలయంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన నవరత్నాల బోర్డు దర్శనమిస్తోంది. సచివాలయంపై వైసీపీ జెండా గుర్తును ఇప్పటికీ తొలగించలేదు. ఎన్నికల నియమావళి ఈ అధికారులకు పట్టదా అంటూ గ్రామస్తులు విమర్శిస్తున్నారు. అలాగే గుడిబండ మండలం లోను ఎన్నికల కోడ్ అమలులో ఉందా లేదా అని మండల ప్రజలు చర్చించు కుంటు న్నారు. మండలంలోని ఎస్ రాయాపురం బస్టాండు వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాల భవనంపైన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కటౌట్లను, గుడిబండలో వైసీపీ వాల్‌పోస్టర్లను ఇంతవరకు తొలగించలేదు.



ఎస్ రాయాపురం ప్రాథమిక పాఠశాలపై సీఎం జగన్ కటౌట్





ఎస్ రాయాపురం, గుడిబండలో తొలగించని వైసీపీ పోస్టర్లు

గ్రామాల్లో పోలీసుల కవాతు



వెంకటాపురంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పెనుకొండ రూరల్, మార్చి 19: మండల పరిధిలోని ఇస్లాపురం, వెంకటాపురం గ్రామాల్లో మంగళవారం ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో భయం, ఆందోళనలు తొలగించి ఓటు హక్కును ప్రశాంతంగా వినియో గించుకోవాడానికి ధైర్యం కల్పించేందుకు కవాతు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. ఓటర్లు ఏవైనా సమస్యలుంటే నేరుగా పోలీసులను సంప్రదించాలన్నారు. ప్రలోబాలకు గురికాకూడదని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్, సిబ్బంది, బీఎస్ఎఫ్ ఫోర్స్ పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న తహసీల్దార్, సిబ్బంది, విద్యార్థులు

పావగడ, మార్చి 19: దేశవ్యాప్తంగా ఏప్రిల్ నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల అధికారి, తహసీల్దార్ సంతోష్‌కుమార్ ఆధ్వ ర్యంలో మంగళవారం పావగడ పట్టణంలో ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు విలువను ప్రజలకు తెలియజేశారు. కర్ణాటక రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 26, మే 7న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. తాలూకా పంచాయతీ కార్యాలయం, సాంఘిక సంక్షేమ కార్యాల యం, బీఈఓ కార్యాలయం తరపున పట్టణ వీధుల్లో ర్యాలీ సాగింది. బీఈఓ ఇంద్రాణి, ఈఓ జానకిరామ్, సాంఘిక సంక్షేమాధికారి మల్లికార్జున, వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.